


# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

బుధవారం 24 - సెప్టెంబర్ - 2025

ఎడిటర్ : కంచర్ల అచ్యుత రావు

## రాయలసీమ

| | |
|---|---|
| కర్నూలు | అనంతపురం |
| చిత్తూరు | కడప |


## టీటీడీ బోర్డులో తిరుపతి ఎమ్మెల్యేకి చోటెప్పుడు?

**తిరుపతి, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** తిరుమల బాలాజీనగర్‌లో కాలనీ బాగా దెబ్బతిన్న ఇళ్లను బాగు చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అక్కడి స్థానికుల విజ్ఞప్తి మేరకు పలుసార్లు టీటీడీ ఉన్నతాధికారులను కోరారు. కానీ ఇప్పటివరకు ఒక ఇటుక కూడా కదలలేదు. తిరుపతిలో టీటీడీ చేయాల్సిన కొన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే గొంతు వినిపించే అవకాశం దొరకలేదు. తిరుపతి నగర అభివృద్ధి టీటీడీతో ముడిపడి ఉంటుంది. టీటీడీ ఉద్యోగులంతా నివసించేది తిరుమలలోనే. ఈ రెండింటికీ వారధిగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులకు టీటీడీ పాలకమండలిలో అవకాశం ఉంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. వైసీపీ ప్రభుత్వంలో ఆ అవకాశం తిరుపతి ఎమ్మెల్యేకి దక్కినా, కూటమి ప్రభుత్వంలో మాత్రం లభించలేదు. తిరుపతి నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా టీటీడీ పాలకమండలిలో మాట్లాడే అవకాశం ఉంటే సమస్యలు సత్వరమే పరిష్కారదిశగా అడుగులు పడే వీలుంటుంది. తిరుపతి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యమిచ్చి బడ్జెట్ కేటాయింపులు, పనుల్లో వేగం పెంచేలా చేయవచ్చు. స్థానిక సమస్యలను, అభ్యర్థులను బోర్డు సమావేశాల్లో వినిపించవచ్చు. పాలకమండలిలో ఎమ్మెల్యే ఉండడం వలన ప్రజల సమస్యలు, అభ్యర్థనలు త్వరగా పరిష్కారమయ్యేందుకు వీలుంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి టీటీడీకి మధ్య వారధిగా ఎమ్మెల్యే పనిచేసే సౌలభ్యం ఉంటుంది.

## తిరుపతిలో ఉత్సాహంగా నమో యువ రన్





**తిరుపతి, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** సెప్టెంబరు 23: యువశక్తి సంఘటితమై మత్తు మహమ్మారిని కూకటివేళ్లతో తరిమేయాలని బిజేపీనాయకులు పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల నిషేధిత భారత నిర్మాణం కోసం ప్రదాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్త కార్యక్రమాల్లో భాగంగా తిరుపతిలో వేలాది మంది యువత డ్రగ్స్ కు వ్యతిరేకంగా "నమో యువ రన్ "కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్ జీ, బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, శాప్ చైర్మన్ రవి నాయుడు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, యువమోర్చ నాయకులు హరికృష్ణ ,కిషన్ , పృథ్వీ, జీవన్, దాము రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారికి బిజెపి కొండా విశ్వేశ్వరరెడ్డి అపురూప కానుక



**తిరుపతి, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారికి తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంగళవారం నాడు భారీ విరాళం సమర్పించారు. సుమారు 60 లక్షల విలువైన అత్యంత అపురూపమైన స్వర్ణాభరణాన్ని ఆయన స్వామివారికి కానుకగా అందించారు. ఈ విషయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి 535 గ్రాముల బరువున్న "అష్టలక్ష్మీ చంద్రవంక కంఠి" అనే స్వర్ణ కంఠాభరణాన్ని శ్రీవారికి సమర్పించినట్లు టీటీడీ చైర్మన్ తెలిపారు. తిరుమలలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఒక కార్యక్రమంలో, టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఈ విరాళాన్ని స్వీకరించినట్లు చై



## టీడీపీ ఆలూరు ఇన్‌చార్జిగా వైకుంఠం జ్యోతి



2వ పేజీలో










# రిషికేష్ లో మహాలయ అమావాస్య ప్రత్యేక పూజలు



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ఉత్తరాఖండ్ రాష్ట్రం, ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతం, భారత దేశంలోనే అత్యంత ప్రసిద్ద నగరం రిషికేష్,ఎంతో విశిష్టతగల రిషికేష్ నగరం లోని త్రివేణి ఘాట్ లో టీడీపీ సీనియర్ నాయకులు, రాయలసీమ ఉద్యమనేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా పితృ (పెద్దల) దేవతల దోష నివారణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అమావాస్య పితృ దేవతల ఋణం తీర్చుకోవడానికి చాలా విశిష్టమైనదనీ, పితృ దేవతలకు సద్గతులు కలిగి, కుటుంబంలో సుఖశాంతులు కలగాలంటే ఈ మహాలయ అమావాస్య రోజు దానధర్మాలు చేయడం ఎంతో పుణ్యం అని భావించి, ఆదివారం అందులో అమావాస్య కావడం ఎంతో విశిష్ట రోజున ఈ మహాలయ అమావాస్య రావడం, ఈ మంచి రోజు పితృ తర్పణం వదిలితే ఏడాది మొత్తం ఫలితం ఉంటుందని నమ్మకంతో రిషికేష్ లోని త్రివేణి ఘాట్ లో అర్చకులచే విశేష పూజల అనంతరం బైరెడ్డి రాజశేఖరరెడ్డి పిండ తర్పణం వదిలి అక్కడే ఉన్న సాధువులకు, నిరుపేదలకు వస్త్ర దానం చేశారు.

# ఫ్రెండ్లీ కేఫ్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** నంద్యాల స్థానిక మున్సిపల్ ఆఫీస్ దగ్గర పద్మావతి నగర్ రోడ్డులో నూతనంగా లోకేష్ కుమార్ , నాగలక్ష్మి , వేముల వెంకటేశ్వర్లు ఏర్పాటుచేసిన ఫ్రెండ్లీ కేఫ్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మరియు వందల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని , యువత యొక్క స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధి తోడ్పడుతుందన్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం యువత స్వయం ఉపాధికై రుణాల అందిస్తున్న విషయం కూడా గుర్తు చేశారు . అనంతరం ఫ్రెండ్లీ కేఫ్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు టిడిపి ఇంచార్జ్ నూర్ భాషా , సర్దార్ , మార్కెట్ డైరెక్టర్ స్వామి నాయక్ , అడ్వకేట్ పిడి బాబు , మాజీ కౌన్సిలర్ కృపాకర్ , నవాజ్ , కాజా , చాంద్ రెబల్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రతిపాదనలు సమర్పించండి



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశ్రామిక ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాలు, రోడ్లు భవనాల నిర్మాణం వంటి పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియకు సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో అర్జీల స్వీకరణ అనంతరం నిర్వహించిన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భూసేకరణకు సంబంధించి ప్రతి ప్రాజెక్టుకు ఎంత భూమి అవసరమవుతుందో సంబంధిత శాఖలు స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూముల వివరాలను సిద్ధం చేయడంలో ఆలస్యం జరిగితే సంబంధిత శాఖలపై బాధ్యత ఉంటుందన్నరు. భూసేకరణకు సంబంధించి పబ్లిక్ హెల్త్ శాఖకు ఆళ్లగడ్డ, నందికొట్కూర్లలో ఎస్టిపిసి ప్రాజెక్టు యుఐడిఎఫ్ స్కీం కింద రెండెకరాలు, గృహ నిర్మాణాలకు పట్టణ ప్రాంతాలలో వంద ఎకరాలు, బనగానపల్లెలో ఎంజెపి స్కూల్, ఆళ్లగడ్డ పట్టణంలో బాలుర వసతి గృహానికి 50 సెంట్లు, బాలికల వసతి గృహానికి 50 సెంట్లు, నంద్యాల పట్టణంలోని బీసీ భవన్‌కు 50 సెంట్లు, డోన్, బనగానపల్లె, కోవెలకుంట్ల, శ్రీశైలంలోని ఆరు సంక్షేమ వసతి గృహాలకు ఒక్కొక్కటికి 50 సెంట్లు చొప్పున, ఖజానా శాఖకు ఆర్థిక సమీకృత భవనానికి 50 సెంట్లు, అవుట్డోర్ స్టేడియానికి 15 ఎకరాలు, నియోజకవర్గాలలో పశువుల వసతి గృహాలకు అవసరమైన భూములు, ఆళ్లగడ్డలో వంద పడకల ఆసుపత్రికి రెండు ఎకరాలు, డోన్‌లో వంద పడకల ఆసుపత్రికి మరో రెండు ఎకరాలు, పిన్నాపురం, యు.బల్లవరం, బిల్లేలాపురం, కానాల స్కూళ్లకు ఒక్కో స్కూలుకు 5 ఎకరాలు చొప్పున, రెసిడెన్షియల్ హాస్టళ్లకు అల్లూరులో పది ఎకరాలు అవసరమని సంబంధిత శాఖలు సూచించిన నేపథ్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు భూకేటాయింపు రిక్విజిషన్ అనెక్సర్-11 రూపంలో సంబంధిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీల ద్వారా ప్రతిపాదనలు రావాలని ఆమె ఆదేశించారు. భూముల ఫీజిబిలిటీని బట్టి ఆర్డీవోలు, తహసీల్దార్లు తనిఖీలు నిర్వహించి 26 డాక్యుమెంట్లతో కూడిన నివేదికను సమర్పిస్తే ప్రతిపాదనలు ల్యాండ్ మేనేజ్మెంట్ అథారిటీకి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం క్యాబినెట్ ఆమోదం, జీఓ వెలువడిన తరువాత భూములను సంబంధిత శాఖలకు కేటాయిస్తామని వివరించారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులకు అడ్వాన్స్ పొజిషన్ ఇస్తామని, జీఓ వెలువడిన తర్వాతే సంబంధిత భూములను స్వాధీనం చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేలబెలుం ఆలయంలో.... దేవి శరన్నవరాత్రి పూజలు

**బనగానపల్లె , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** కొలిమిగుండ్ల మండలంలోని బందార్ల పల్లె సమీపంలో గల ప్రసిద్ధిగాంచిన నేలబెలుం శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుండి ఘనంగా మొదలయ్యాయి. తొలి రోజు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మల్లేశ్వర స్వామి, శ్రీ భ్రమరాంబ దేవి లకు అభిషేకాలు అర్చనలు అర్చకులు రవి స్వామి ఆధ్వర్యంలో భక్తులు నిర్వహించారు. నంద్యాల-అనంతపురం జిల్లా సరిహద్దుల్లో గల ఈ ఆలయం భక్తుల పూజలు అందుకుంటుంది. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని దసరా పండుగ వరకు ప్రతిరోజు శ్రీ స్వామివార్లకు ప్రత్యేక పూజలు మరియు నివేదనలో జరుగుతాయని అర్చకులు మరియు ఆలయ కమిటీ పెద్దలు తెలియజేశారు. నేలబెలుం శైవ క్షేత్రం భక్తుల రాకపోకలతో ఉత్సవ శోభను సంతరించుకుంది.



# శిథిలావస్థలో ఉద్యాన అధికారి కార్యాలయం

**అనంతపురం, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** మండల కేంద్రంలోని స్థానిక ఉద్యాన అధికారి కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని కార్యాలయ ఆవరణం మొత్తం పిచ్చి మొక్కలు, కంపచెట్లతో నిండిపోయింది. ఎప్పుడు ఉద్యాన అధికారి కార్యాలయానికి వెళ్లిన ఉద్యాన అధికారి గాని , ఉద్యానాధికారి కార్యాలయ సిబ్బంది ఎవరు అందుబాటులో ఉండరు అని పలువురు మండల ఉద్యాన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మండల ఉద్యానాధికారి నెట్టికంటయ్యను ప్రజాశక్తి వివరణ కోరగా ఉద్యాన అధికారి కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో స్థానిక వెలుగు కార్యాలయం సమీపంలో ఉన్నటువంటి నాలుగవ రైతు భరోసా కేంద్రానికి ఉద్యాన అధికారి కార్యాలయ సేవలు మార్చడం జరిగిందని ఈ విషయం తెలియని పలువురు మండల రైతులు ఉద్యాన అధికారి కార్యాలయం వద్దకు రావడం ఉద్యాన అధికారులు, సిబ్బంది ఎవరు అందుబాటులో లేరు అని ఉద్యాన అధికారి కార్యాలయం నిత్యం తాళం వేసి ఉంటుందని వెనుతిరిగి వెళ్లడం జరుగుతోంది ఉద్యాన అధికారి కార్యాలయ సేవలు వేరొక చోటికి మార్చినప్పుడు పాత కార్యాలయంలో కార్యాలయం సేవలు మార్పు జరిగిందన్న సూచిక బోర్డు అన్న పెట్టాలి కాదా అంటూ పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

# తైక్వాండో కోచ్ కి సన్మానం




**తిరుపతి, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** కేంద్ర మంత్రిత్వ శాఖ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ వారి ప్రతిష్టాత్మక 'సుభాష్ చంద్రబోస్ ఐకాన్ అవార్డు-2025'ను అందుకున్న టీటీడీ పాఠశాలల తైక్వాండో క్వాండో కోచ్ మాస్టర్ కె.గోపి నాయుడును బీజేపీ సీనియర్ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా మాస్టర్ గోపి నాయుడు టీటీడీ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న తైక్వాండో శిక్షణ, విద్యార్థులు సాధించిన విజయాలను గోపినాథ్ రెడ్డికి వివరించారు. అనంతరం క్రీడల్లో గోపీనాయుడు సేవలకు గుర్తింపుగా అందుకున్న 'సుభాష్ చంద్రబోస్ ఐకాన్ అవార్డు-2025'ను ఆయన చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులకు ఆత్మ రక్షణ విద్య, శరీర దృఢత్వం ఎంతో అవసరమని గోపినాథ్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లారపు రవి ప్రసాద్ తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి పురోహితుడు ఆది గురు స్వామి రంగస్థలం ప్రతినిధులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి మాజీ కౌన్సిలర్ జనార్ధన్ రెడ్డి వినాయకుడి తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై వివాదం



**నంద్యాల , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** సిరివెళ్ల మండలంలోని పేరూరు రస్తాల్లో ప్రభుత్వానికి చెందిన రెవిన్యూ భూమిని ఎలాంటి ప్రభుత్వ అధికారి అనుమతి లేకుండానే కొంతమంది ఆక్రమించి పశువుల కొట్టము (షెడ్) నిర్మించుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ భూమిని ఇలా ఆక్రమించడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇకపై మరింత వివాదాస్పదంగా మారిందేమిటంటే, విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఏఈ) గారి అనుమతి లేకుండానే కాకుండా ఆయన సొంతంగా ముందడుగు వేసి అక్కడి షెడ్డుకు ప్రత్యేక కరెంటు కనెక్షన్ ఇచ్చుకోవడం జరిగింద దీంతో భూమి ఆక్రమణ మాత్రమే కాకుండా ప్రభుత్వ వనరులను కూడా వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ షెడ్డుకు ఇచ్చిన కరెంటు కనెక్షన్ కారణంగా కింద వైర్లు వేలాడుతూ ఉండటం వలన పశువులు, గొర్రెలు, రైతులు ఎప్పటికప్పుడు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే పలువురు రైతులు తమ పశువులు కరెంటు షాక్‌కు గురవుతాయేమోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు, రైతులు కలిసి రెవిన్యూ డిపార్ట్మెంట్, విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వెంటనే పశువుల కొట్టము తొలగించాలని, అనధికారికంగా ఇచ్చిన కరెంటు కనెక్షన్ నిలిపివేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "ప్రభుత్వ భూమి ఆక్రమణకు తావు ఇవ్వకూడదు. రెవిన్యూ శాఖ, విద్యుత్ శాఖ కలిసి చర్యలు తీసుకుని రైతుల పశువులను రక్షించాలి" అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బలవంతపు భూ సేకరణ ఆపాలి

**అనంతపురం, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** జిల్లాలో బలవంతపు భూసేకరణ ఆపాలని, 2013 భూసేకరణ చట్టం అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బాలరంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వి. శివారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో సోలార్ పేరుతో జరుగుతున్న భూసేకరణతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సోలార్ ప్రాజెక్టులకు భూమి కేటాయించే విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈనెల 24వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నాకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సోలార్ కంపెనీలు భూమి కొనుగోలు సందర్భంగా పెడుతున్న నిబంధనలు రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. 30 సంవత్సరాల లీజు ఒప్పందం వల్ల రైతు దీర్ఘకాలంలో భూమి మీద హక్కు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రైతుల నుంచి భూములు తీసుకున్న సోలార్ కంపెనీ ఆ భూములను బ్యాంకులో తనకాపెట్టి పెద్ద మొత్తంలో రుణం తీసుకుని బ్యాంకుకు తిరిగి చెల్లించకపోతే ఆ భూమిపై రైతు హక్కు కోల్పోతాడన్నారు. రైతుకు సోలార్ కంపెనీకి వివాదం వస్తే కోర్టుకు వెళ్లాలంటే సోలార్ కంపెనీ కార్పొరేట్ సిటీలో ఉండే కోర్టులోనే కేసు వేయాలని నిబంధన ఉంది ఇది పూర్తిగా రైతుకు వ్యతిరేకం అన్నారు. రైతు నివాసం ఉన్న తాలూకా పరిధిలోనే ఉండే సివిల్ కోర్టులో పరిష్కరించుకునే అవకాశం ఉండాలన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు తిరుపతిలో నింగి నుంచీ నిఘా



**తిరుపతి, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** తిరుమల కొండపై శ్రీవారి బ్రహ్మోత్సవాలు. భక్తులంతా తిరుపతి మీదుగానే రాకపోకలు సాగిస్తారు. ఆ రద్దీ ప్రభావం నగరంలోనూ కనిపిస్తుంది. ఈ క్రమంలో తిరుపతిలో భద్రతపై పోలీసులు దృష్టి పెట్టారు. ఇప్పటికే ఎస్పీ సుబ్బరాయుడు, డీఎస్పీ భక్తవత్సలం, ఇతర పోలీసు అధికారులతో నాలుగైదు సార్లు సమావేశమయ్యారు. ఎక్కడా తొక్కిసలాటకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టడంపై చర్చించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని నిర్ణయించారు. అత్యాధునిక పది డ్రోన్లతో నింగి నుంచి తిరునగరిపై నిఘా పెట్టనున్నారు. వీటిల్లో టెథర్ డ్రోన్‌ను బస్టాండు, రైల్వే స్టేషన్‌లో మాత్రమే వినియోగిస్తారు. మిగిలిన థర్మల్ డ్రోన్‌ను తిరుపతి నగరమంతా వినియోగించి ఎక్కడైనా అసాంఘిక శక్తులు తలదాచుకున్నా, తొక్కిసలాటకు ఆస్కారమున్నా పరిశీలిస్తారు. అనుక్షణం భక్తుల రాకపోకలపై డ్రోన్ల ద్వారా కమాండ్ కంట్రోలు యూనిట్ నుంచి ప్రత్యేక బృందాలు పర్యవేక్షిస్తాయి. ఇక, టీటీడీ వసతి సముదాయాలు, అలిపిరి బైపాస్ రోడ్డు, గరుడ, నంది సర్కిల్, ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్‌లో భక్తులు తిరగాలాడే ప్రాంతాల్లో డీజేఐ 3ఎస్ డ్రోన్లతో పాటు హై సెక్యూరిటీ లెన్స్ కలిగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. అలిపిరి చెక్ పాయింట్, గరుడ విగ్రహం, కాలినడకన వెళ్లే భక్తుల కోసం రోప్ పార్టీలు, విజిలెన్సు సిబ్బంది, పోలీసులను నియమించారు.

**అదనంగా ఐదు హోల్డింగ్ పాయింట్లు**

వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చే వాహనాలకు అదనంగా ఐదు హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేశారు. దేవలోక్, బాల విజ్ఞాన్ భవన్, నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండు, ఇస్కాన్ గ్రౌండులో పార్కింగ్ ప్రదేశాలు సిద్ధం చేశారు. ఇవి నిండిపోతే నెల్లూరు వైపు నుంచి వచ్చే వాహనాలను మామిడికాయల మండీ.. కడప నుంచి వచ్చే వాహనాలను శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల.. చిత్తూరు వైపు నుంచి వచ్చే వాహనాలను చెర్లోపల్లె వద్ద ఆపాలి. ఆయా పార్కింగ్ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, బందోబస్తు, ఫుడ్ స్టాళ్లు, టాయిలెట్లు తదితర వసతులను టీటీడీ సమకూరుస్తోంది.

**700 మందితో భారీ బందోబస్తు**

తిరుపతిలో 700 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ, డీఎస్పీ ఆధ్వర్యంలో 10 మంది సీఐలు, 50 మంది ఎస్ఐలు, మరో 300 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హోం గార్డులను బందోబస్తు కోసం నియమించారు. వీరు కాకుండా పారా మిలటరీ బలగాలు, రోప్ పార్టీలు, బాంబు, డాగ్ స్క్వాడ్లు, డిగ్గింగ్ పార్టీలు, మెటల్ డిటెక్టర్లు, లగేజీ తనిఖీ స్కానర్లు ఏర్పాటు చేస్తున్నారు. గరుడ సేవకు మళ్లీ అదనపు సిబ్బందిని నియమించనున్నారు.

# ప్రజా వినతులను చిత్త శుద్ధితో పరిష్కారం చేయండి

- ప్రజల నుంచి వచ్చిన వినతులను
చిత్తశుద్ధితో పరిష్కరించాలని అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశం



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ప్రజల నుంచి వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను రాష్ట్ర రోడ్లు %డ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.. నేటి మధ్యాహ్నం బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వయంగా స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించడం జరిగింది.. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## కొలిమిగుండ్ల తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**బనగానపల్లె , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** నంద్యాల జిల్లా, బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోగల,కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు కలిసి సోమవారం నాడు తహసిల్దార్ శ్రీనివాసులుకు ఎస్సీ వర్గీకరణ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ ఆదేశాల మేరకు ఏ బి సి వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలి వర్గీకరణ అమలులోనికి వచ్చేంతవరకు ప్రభుత్వాలు తమకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ విడుదల చేసిన ఉద్యోగాలలో కూడా ఎస్సీలకు రిజర్వేషన్లను కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, ప్రవీణ్ కుమార్, సురేంద్రబాబు, రామచంద్రుడు, శ్రీనివాసులు, పెద్ద ఓబయ్య, బాల కంబయ్య ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రుద్రంపేటలో కార్మికుడిని విధుల్లోకి తీసుకోవాలి

**అనంతపురం, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** రుద్రంపేట గ్రామపంచాయతీలో తొలగించిన కార్మికుడు వెంకట రాముడును విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం రుద్రంపేట సచివాలయం-1 ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో కార్మికులను విధుల నుంచి తొలగించడం అన్యాయంగా ఉందన్నారు. వెంకటరాముడుతోపాటు మరో ముగ్గురు కార్మికులు తమ పొట్ట కూటి కోసం పంచాయతీ పరిధిలో కాకుండా బయట పని చేశారన్నారు. ఆ సందర్భంగా ట్రాక్టర్ వాడుకున్నారని సాకు చూపుతూ కార్మికులను తొలగించారని తెలిపారు. ఇందులో ముగ్గురు కార్మికులను కొన్ని రోజుల తర్వాత తిరిగి విధులలోకి తీసుకున్నారని, వెంకట్రాముడు మాత్రం తీసుకోలేదన్నారు. వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను కలవగా స్పందించిన ఆయన వెంటనే కార్మికున్ని మందలించి పనిలోకి తీసుకోవాలని ఉన్నతాధికారులకు సిఫారసు చేశారన్నారు. అయినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వెంటనే కార్మికున్ని విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో నిరసన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సచివాలయ ఉద్యోగులకు వినతిపత్రం అందజేశారు.

# ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలి : సిఐటీయు డిమాండ్




**నంద్యాల , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** అమెరికాలోని చికాగో నగరంలో లక్షలాది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయి పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పది విధానాన్ని ప్రపంచమంతా అమలు చేస్తుంటే మన దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కార్మికుల శ్రమను దోచుకునేందుకు 10 నుండి 13 గంటల పాటు పనిచేయాలని నిబంధన పెట్టడం సరైనది కాదని,మన రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరొక అడుగు ముందుకెళ్లి కేబినెట్లో నిర్ణయం చేయడం చాలా దుర్మార్గమని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కే ధనలక్ష్మి అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి సిఐటి పట్టణ అధ్యక్షులు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, సిఐటియు పట్టణ కార్యదర్శి మహమ్మద్ గౌస్,జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు వీరితోపాటు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాళ్లు రమణకుమారి,నాగమణి, శివమ్మ,షమీమ్, నాయకులు జైలాన్, సుబ్బారావు లతోపాటు 100 మంది కార్మికులు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోడీ ప్రభుత్వానికి సాగిలపడి అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రాలే అమలు చేయని విధంగా మన రాష్ట్రంలో 13 గంటల పాటు పనిచేయాలని అటువంటి నిర్ణయాన్ని కేపినట్లు తీసుకురావడం చాలా దుర్మార్గమని మహిళలకు రక్షణ దేశంలోనే కరువైంది అటువంటి తరుణంలో మహిళలు కూడా రాత్రి వేళల్లో పనిచేయవచ్చు అనే నిబంధన తీసుకురావడం చాలా దుర్మార్గమని కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయకుండా చాకిరి చేయించుకోవడంలో పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలను చేయడం కార్మికులకు కనీస వేతనాల గురించి మాట్లాడకపోవడం చాలా దుర్మార్గమని దట్ ఇస్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను అమలు చేయకుండా నాలుగు లేబర్ కోర్టులుగా ఫిటింగ్ చేసి కార్మికులను మాయా బానిసలుగా చేసే విధానాలను అమలు చేయడం దుర్మార్గమని దేశవ్యాప్తంగా కార్మిక చట్టాలను అమలు చేయాలని నాలుగు లేబర్ కోర్లను రద్దు చేయాలని కోట్లాదిమంది కార్మికులు సమ్మెలో పాల్గొన్న ప్రభుత్వంలో చలనం లేదని ఇప్పటికైనా ఇటువంటి విధానాలను మానుకోకపోతే కార్మికులంతా ఏకమై బిజెపి ప్రభుత్వానికి,రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వానికి సింగల్ డిజిట్ కే పరిమితం అవ్వక తప్పదని హెచ్చరించారు.అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు పట్టణ కార్యదర్శి రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చేముందు కార్మికులకు కనీస వేతనాల ను ఇచ్చేందుకు కృషి చేస్తామని ప్రతి ఒక్క కార్మికుడి జీవితంలో వెలుగులు నింపే ఎలా ప్రభుత్వ పాలన అందిస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు మోడీ ప్రభుత్వానికి సాగిలపడి 64 కార్మిక చట్టాలను అమలు చేయకుండా నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేయకుండా ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా ఎనిమిది నుంచి 13 గంటల పాటు పని చేయాలని నిబంధనలను తీసుకురావడం చాలా దుర్మార్గమని ముఖ్యంగా మహిళలకు రక్షణ కరువైన తరుణంలో ఈ విధమైనటువంటి నిర్ణయం సరైంది కాదని, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకుంటే గతంలో జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా పాలన అందించి 11 సీట్లకే పరిమితమైనదో రాబోయే కాలంలో చంద్రబాబు నాయుడు కు 10 సీట్లు కూడా రాకుండా సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యేలా కార్మిక వర్గాన్ని పోరాటాల్లోకి తీసుకువస్తామని అన్నారు.

## పని గంటల పెంపుపై కార్మికుల నిరసన

**పల్నాడు , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** రాష్ట్రంలో పని గంటలు పెంచుతూ కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును రద్దు చేయాలని, 8 గంటల పనివిధానం కొనసాగించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పనిగంటల పెంపును నిరసిస్తూ గుంటూరు అంబేద్కర్ సర్కిల్ (లాడ్జి సెంటర్)లో, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద సోమవారం నిరసన తెలిపారు. సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ, ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు లాభాలు తెచ్చిపెట్టేందుకు కార్మిక చట్టాల్లో మార్పులు చేస్తున్నారని, కార్మికుల్ని పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చేందుకు కేంద్రం బాటలోనే పయునిస్తున్నారని విమర్శించారు .శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా పల్నాడు జిల్లా కన్వీనర్ డి,శివకుమారి మహిళలపై దాడులు పెరుగుతుంటే రాత్రి వేళల్లో పని ఎలా చేయగలుగుతారని ప్రశ్నించారు.

## టీడీపీ ఆలూరు ఇన్‌చార్జిగా వైకుంఠం జ్యోతి

**ఒకటి తరువాయి**

**కర్నూలు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** నాలుగు నెలలుగా ఆలూరు ఇన్‌చార్జిని మార్పు తథ్యం అంటూ జరుగుతున్న చర్చకు అధినేత చంద్రబాబు తెర దించారు. కూటమి అధికారం చేపట్టినప్పటి నుంచి ఇన్‌చార్జిగా కొనసాగిన వీరభద్ర గౌడ్‌ను బాధ్యతలను టీడీపీ తప్పించింది. టీడీపీ ఆలూరు నియోజకర్గం సారథిగా ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మాజీ ఎంపీపీ వైకుంఠం ప్రసాద్ సతీమణి వైకుంఠం జ్యోతిని అధిష్ఠానం నియమించింది. 2015 నుంచి టీడీపీ ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించిన ఆమె గత ఎన్నికల్లో ఆలూరు టికెట్ ఆశించారు. ఈ క్రమంలో ఆమెను ఆలూరు ఇన్‌చార్జిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సోమవారం అధికారికంగా ప్రకటించారు. దీంతో నియోజకవర్గంలో వైకుంఠం వర్గీయులు, టీడీపీ శ్రేణులు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. వర్గవిభేదాలకు తావు లేకుండా అధిష్ఠానం అదేశాల మేరకు అందరినీ కలుపుకుంటూ నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తానని ఇన్‌చార్జిగా నియమితులైన వైకుంఠం జ్యోతి వెల్లడించారు. వర్గవిభేదాలు వీడి అందరిని కలుపుకొని పార్టీ బలోపేతం కోసం పని చేయాలని వీరభద్రగౌడ్ అధిష్ఠానం పలు అవకాశాలు ఇచ్చినా ఆయనలో మార్పు కనిపించలేదని టీడీపీ భావించింది. ఆయన ఒంటెత్తుపోకడ వల్ల పార్టీకి తీరని నష్టం జరిగే ప్రమాదం ఉందని గుర్తించిన అధిష్ఠానం నియోజకవర్గ ఇన్‌చార్జి మార్పు నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ ముఖ్య నాయకులు అంటున్నారు.

**15 ఏళ్ల తరువాత పగ్గాలు**

ఆలూరు నియోజకవర్గంలో టీడీపీ అంటే గుర్తుకొచ్చేది వైకుంఠం కుటుంబమే. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కేడీసీసీబీ మాజీ చైర్మన్ వైకుంఠం శ్రీరాములు కుటుంబం టీడీపీలో కొనసాగుతోంది. 1983, 1987 (ఉప ఎన్నిక), 1994 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల విజయం కోసం వైకుంఠం కుటుంబం పని చేసింది. 1985 స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకుంఠం శ్రీరాములు తనయుడు వైకుంఠం ప్రసాద్ చిప్పగిరి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2006లో వైకుంఠం శ్రీరాములు దంపతులు దారుణ హత్యకు గురయ్యారు. ఆ తరువాత 2011లో వైకుంఠం ప్రసాద్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టారు. 2014లో టికెట్ ఆశించినా అధిష్ఠానం వీరభద్రగౌడ్‌కు అవకాశం ఇచ్చింది. ఆ ఎన్నికల్లో ఓటమి చెందిన ఆయన నియోజకవర్గం ఇన్‌చార్జిగా కొనసాగారు. 2019లో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ కు బరిలో దింపితే ఆమె కూడా ఓటమి చెందినా.. ప్రతిపక్షంలో పార్టీ ఇన్‌చార్జిగా కొనసాగారు. గత ఎన్నికల్లో మళ్లీ వీరభద్రగౌడ్‌కు టికెట్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి విజయ సునామి సృష్టించినా ఆలూరులో ఓటమి చెందారు. 15 నెలలుగా పార్టీ ఇన్‌చార్జిగా ఉన్న ఆయన అన్ని వర్గాలను సమన్వయం చేయడంలో విఫలమ య్యారని, ఏకపక్ష నిర్ణయాలు పార్టీకి నష్టం చేకూరుస్తున్నాయని అధిష్ఠానానికి ఫిర్యాదులు వెళ్లాయి. పార్టీ కార్యక్రమాల నిర్వహణ కోసం జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ బస్తిపాటి నాగ రాజు, ఆర్టీసీ కడప రీజన్ చైర్మన్ పూల నాగరాజులతో త్రిసభ్య కమి టీని నియమించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో ఆలూరు నియోజకవర్గంలో నిర్వహించిన 'తొలి అడుగు' కార్యక్రమాలు ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ లేకుండా ఎలా నిర్వహిస్తారు అంటూ ఆయన వర్గీయులు ఆస్పరి, ఆలూరులో అడ్డుకున్నారు.

## నంద్యాల జిల్లా కేంద్రంలోని పలు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సునీల్ షరాన్







**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఐపీఎస్ నంద్యాల పట్టణంలోని ఎస్ డి పీ ఓ కార్యాలయం మరియు తాలూకా పోలీస్ స్టేషన్ ను, సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్,నంద్యాల పోలీస్ క్వార్టర్స్ పరిసర ప్రాంతాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తాలూకా పోలీస్ స్టేషన్ వద్దకు రాగానే ముందుగా ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని పోలీసుల పనితీరుపై ఆరా తీశారు. అనంతరం స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు పలు రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ క్వార్టర్స్ వద్ద గల పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ ను సందర్శించి ఇక్కడ ఉన్న మందుల వివరాలు డాక్టర్ల పనితీరు మొదలగు వాటిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.నంద్యాల ఎస్ డి పీ ఓ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించి నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది.అనంతరం మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది వివరాలు వారు చేయుచున్న విధుల గురించి ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన శక్తి యాప్ మరియు, సైబర్ క్రైమ్, మహిళలు చిన్నపిల్లలపై జరిగే నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నంద్యాల పట్టణంలోని సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి సిబ్బంది వివరాలు, లాకప్ గదులు, పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన నేరస్తుల ఫోటోల వివరాలు,సిబ్బంది నిర్వహించుచున్న విధులు మొదలగువాటి గురించి అడిగి తెలుసుకుని సిసిఎస్ ఇన్స్పెక్టర్ గారితో మాట్లాడుతూ మీకు అప్పగించిన కేసుల దర్యాప్తులో మరియు నేరస్తులను కనుగొనేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని పలు సూచనలు చేయడం జరిగింది.నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి పలు కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం స్టేషన్ పరిధి, స్టేషన్ పరిధిలోని ప్రజల నిష్పత్తి, నేరాలు అదుపు చేయడంలో తీసుకుంటున్న చర్యలు,స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు నేర చరిత్ర కలిగిన వ్యక్తులు మొదలగు వాటిపై ఆరా తీశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్డేట్ లో ఉంచుకోవాలని ఆదేశించడం జరిగింది.నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఐపీఎస్ నంద్యాల పట్టణంలోని ఎస్ డి పీ ఓ కార్యాలయం మరియు తాలూకా పోలీస్ స్టేషన్ ను, సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్,నంద్యాల పోలీస్ క్వార్టర్స్ పరిసర ప్రాంతాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తాలూకా పోలీస్ స్టేషన్ వద్దకు రాగానే ముందుగా ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని పోలీసుల పనితీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్, ట్రైనింగ్ డిఎస్పి రాజసింహారెడ్డి పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

బుధవారం 24 - సెప్టెంబర్ - 2025

# అంకురార్పణకు అంతా సిద్ధం



**తిరుమల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో తొలి ఘట్టమైన అంకుర్పాణకు సర్వం సిద్ధమైంది. తొమ్మిదిరోజుల పాటు జరిగే ఉత్సవాలు విజయవంతం కావాలంటూ ఆకాంక్షిస్తూ మంగళవారం నిర్వహించనున్నారు. వైఖానస ఆగమ సంప్రదాయం ప్రకారం మంగళవారం రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య నిర్వహించే అంకురార్పణతో బ్రహ్మోత్సవాలకు బీజం పడనుంది. ఆలయంలోని రణం కూడా విశేషంగా నిర్వహిస్తారు. అర్చకులకు శ్రీవారే విధులు కేటాయిస్తున్నట్టుగా భావించి ఈ తొమ్మిదిరోజుల పాటు ఎవరు ఏ విధులు నిర్వహించాలో ఈ కార్యక్రమం ద్వారా నిర్ణయిస్తారు. దీనికి సంబంధించి సోమవారం సాయం త్రానికే ప్రణాళిక సిద్ధం చేశారు.

**ముస్తాబైన కొండ..**

యాగశాలలో అంకురార్పణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. నవధాన్యాలను మొలకెత్తించి ఈ భూమండలమంతా పాడి పంటలతో, పశు పక్ష్యాదులతో సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తారు. శ్రీవారి సర్వసైన్యాధ్యక్షుడు విష్వక్సేనులవారిని ఆలయ నాలుగు మాడవీధుల్లో తొలివాహనంగా ఊరేగిస్తారు. జగద్రక్షకుడైన శ్రీవా రికి నిర్వహించే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిం చేందుకు విష్వక్సేనులవారు ఈవిధంగా మాడవీ ధుల్లో ఊరేగుతారని ప్రాశస్త్యం. మరోవైపు రుత్వికవ బ్రహ్మోత్సవ వైభవం మంగళవారం నుంచి మొదలుకానున్న నేపథ్యంలో తిరుమల క్షేత్రాన్ని విద్యుత్ అలంకరణలతో ముస్తాబు చేశారు. శ్రీవారి ఆనందనిలయం నుంచి మహాద్వారం వరకు, గోపురం, ప్రాకారం, ఆలయ పరిసర భవనాలు, ముఖ్య కూడళ్లు, రహదారులు, పార్కుల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణను సోమవారం రాత్రి మరోసారి పరీక్షించి లోటుపాట్లను సరి చేశారు.

# పిజిఆర్ఎస్ అర్జీదారులతో కలసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో పాల్గొన్న అర్జీదారులతో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి కలిసి భోజనం చేశారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల కోసం శ్రీ కాశిరెడ్డి నాయన సత్రం ఓంకారం వారి ఆధ్వర్యంలో అందజేసే ఉచిత భోజన కార్యక్రమంలో అర్జీదారులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అర్జీదారులతో భోజనం చేస్తూ వారి సమస్యలను నేరుగా విని స్పందించిన కలెక్టర్, అధికార యంత్రాంగం%-%ప్రజల మధ్య దూరాన్ని తగ్గించడం ద్వారా సేవా దృక్పథం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. అర్జీదారులతో కలసి భోజనం చేయడం ద్వారా అధికార యంత్రాంగం మరియు ప్రజల మధ్య దూరాన్ని తగ్గించడం లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రజలతో భోజనం పంచుకోవడం ద్వారా వారి మనసులోని మాటలు నేరుగా వినే అవకాశం కలుగుతుంది. ఇది ప్రజా సేవలో పారదర్శకతను మరింత బలపరుస్తుంది" అని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా బేతంచెర్ల మండలం, ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన మధుశేఖర్ గౌడ్ సర్వే నెంబరులో 961/బి2లో పాత ఆర్ఎస్ ప్రకారం 7.62 ఎకరాల భూమిని గత నాలుగు తరాలుగా సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నానని, అయితే తన పొలం వెనుక ఉన్న వారు వారి పొలంలోకి వెళ్ళడానికి మా పొలంలో సదరు కొంత భాగాన్ని రాస్తగా మార్చి వినియోగించుకోవడం జరుగుతోందన్నారు. సంబంధిత పొలం రస్తా వివాదం కోర్టులో ఉందని, సదరు కోర్టు తీర్పు ఇచ్చే వరకు మీ పొలంలో వారు తిరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటాం కలెక్టర్ తెలిపారు. సంబంధిత వ్యక్తుల పొలాలను స్వయంగా పరిశీలించి వెనుక ఉన్నవారు పొలంలోకి వెళ్లేలా ప్రత్యామ్నాయ మార్గం చూపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబంలోని వ్యక్తులతో కలిసి భోజనం చేస్తూ చిన్నారులను కలెక్టర్ అప్యాయంగా పలకరించారు. భవిష్యత్తులో ఏం అవ్వాలనుకుంటున్నారు పిల్లలను అడగగా వారు వైద్య విద్యను అభ్యసించి డాక్టర్ అవ్వాలనుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అందుకు అనుగుణంగా చిన్నారులకు మెరుగైన విద్యను అందించాలని కలెక్టర్ కుటుంబ సభ్యులకు సూచించారు.

# తమిళనాడుకు గ్రావెల్ తరలించొద్దు

**పాలసముద్రం, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** పాలసముద్రం మండలం వనదుర్గాపురం వద్ద ఉన్న క్వారీ నుంచి తమిళనాడుకు గ్రావెల్‌ను తరలించవద్దని స్థానికులతో కలిసి టీడీపీ, సీపీఐ నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. 15 రోజులుగా నగరికి చెందిన వైసీపీ నాయకుడు కేజే కుమార్ కుమారుడు మురళి వనదుర్గాపురం క్వారీ నుంచి తమిళనాడుకు గ్రావెల్‌ను తరలిస్తున్నారని చెప్పారు. దీనిపై గ్రామస్తులకు, క్వారీ యజమానులకు మధ్య వివాదం జరుగుతూనే ఉందని తెలిపారు. అయినా గ్రావెల్ తరలింపు మాత్రం ఆగడం లేదన్నారు. జిల్లా అధికారులు వచ్చేవరకు ధర్నా విరమించేది లేదంటూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అక్కడే బైఠాయించారు. క్వారీ యజమానులు కూడా పనులు ఆపేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ అరుణకుమారి, శ్రీరంగరాజపురం ఎస్ఐ సుమన్ ఆధ్వర్యంలో పోలీసులు క్వారీ వద్దకొచ్చారు. ధర్నా చేస్తున్నవారితో చర్చించారు. పంచాయతీ తీర్మానంలో మూడేళ్లకు మాత్రమే గ్రావెల్ క్వారీకి అనుమతిస్తే.. మైనింగ్ శాఖ అధికారులు మాత్రం పంచాయతీ తీర్మానంకంటే రెట్టింపు విస్తీర్ణంలో 30 ఏళ్లకు లీజు అగ్రిమెంట్ ఇచ్చారని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. పైగా క్వారీ యజమానులు జీఎస్టీ చెల్లించకుండా తమిళనాడులో నిర్వహించే రోడ్డు పనులకు గ్రావెల్‌ను ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఆదేశాల్లో ఆరు చక్రాల టిప్పర్ల ద్వారా మాత్రమే గ్రావెల్ తరలించాల్సి ఉండగా, 14, 16 చక్రాల టిప్పర్లలో గ్రావెల్ తరలిస్తున్నారని ఆరోపించారు. ఈనెల 25వ తేదీలోగా క్వారీకి అనుమతులు రద్దు చేయకుంటే తాము కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సి.రాజేంద్రన్, నాయకులు వాసు నాయుడు, జె.విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ మోహన్, హరిరాజు, సీపీఐ నాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఉన్నతాధికారుల ఆదేశాలొచ్చేవరకు గ్రావెల్ తరలించొద్దని తహసీల్దార్ ఆదేశం**

సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని ఆందోళనకారులకు తహసీల్దార్ అరుణకుమారి సర్దిచెప్పారు.

# జగన్మాత నమోస్తుతే..!



**ప్రొద్దుటూరు , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** జగజ్జననీ.. జగన్మాత నమోస్తుతే..! అంటూదసరా ఉత్సవాల నిర్వహణలో రెండవ మైసూరుగా ప్రసిద్ధిచెందిన ప్రొద్దుటూరులో ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారు రాజరాజేశ్వరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిశాల, రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయం, శివాలయం, రాజరాజేశ్వరీదేవి ఆలయం, ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయాల్లో అమ్మవారు రాజరాజేశ్వరీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. చెన్నకేశవస్వామి ఆలయంలో ఆదిలక్ష్మిదేవిదేవి అలంకారంలో, గౌరమ్మ కట్టవీదిలో బాలా త్రిపురసుందరీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. మైదుకూరు రూరల్‌లో: దసరా శరన్నవరాత్రి ఉత్స వాలు సోమవారం నుంచి అంగరంగ వైభ వంగా ప్రారంభమయ్యాయి. ఇప్పటికే విద్యుత కాంతులతో ఆలయాలు వెలుగులు విరజిల్లుతు న్నాయి, మైదుకూరు పట్టణంలోని అమ్మవారిశా లలో దసరా ఉత్సవాలను ఆర్యవైశ్య సభ ఆధ్వ ర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు సోమవారం రాజరాజే శ్వరిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శ నమిచ్చారు. అమ్మవారిని దర్శించుకొనేం దుకు భక్తులు భారీగా రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. బద్వేలుటౌనలో: పట్టణంలో శరన్నవరాత్ర ఉత్సవాలు శోభాయమానంగా జరుగుతున్నాయి. సోమవారం ప్రారంభమయ్యాయి. స్థానిక మహా లక్ష్మిదేవి ఆలయం నుంచి 108 వెండికళశాలతో ఆర్యవైశ్య మహిళలు మేళతాళాల మధ్య అం గరంగ వైభవంగా ఊరేగింపుగా అమ్మవారిశాల కు వచ్చి అమ్మవారిని అభిషేకించారు. అమ్మవా రిశాలలో అమ్మవారు విశ్వమాతాదేవి అలంకా రంలో దర్శనమివ్వగా, కోదండరామస్వామి ఆల యంలో మత్స్యావతారంలో, మహాలక్ష్మిదేవి ఆల యంలో ఆదిలక్ష్మిదేవిగా భద్రకాళీసమేత వీరభ ద్రస్వామి ఆలయంలో విష్ణుదుర్గాదేవిగా, కనక దుర్గాదేవి ఆలయంలో దుర్గాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

# పంట నష్ట పరిహారం అందించాలి




**పెద్దకడబూరు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారం అందిచాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యన్న, బాలరాజు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దకడబూరులోని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దకడబూరు మండలాన్ని 2023-24లో రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించినప్పటికి నేటి వరకు కరువు సహాయక నిధులు, ఇనపుట్ సబ్సిడీ అమలు కాలేదన్నారు. అధిక వర్షాల వల్ల పత్తి, ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అలాగే టమాట, మిరప, కొర్ర, సజ్జ వేసిన రైతులు కూడా నష్టపోయారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహించి ఎకరానికి రూ.లక్ష పంటనష్ట పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు బాబు, ఏఐకేఎంఎస్ నాయకులు ఈరన్న, రామాంజనేయులు, గోపాల్, శేఖర్‌లు పాల్గొన్నారు. అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారం అందిచాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యన్న, బాలరాజు డిమాండ్ చేశారు.




# జీఎస్టీ తగ్గింపు మధ్య తరగతి కుటుంబాలకు ఊరట



**ఎమ్మిగనూరు , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** వస్తు సేవల పన్ను జీఎస్టీ తగ్గింపు మధ్య తరగతి కుటుంబాలకు ఊరట అని అత్మనిర్బార్ ఎమ్మిగనూర్ నియోజకవర్గం ఇనచార్జ్ గురురాజ్ దేశాయ్, జిల్లా కార్యదర్శి దయాసాగర్ అన్నారు. బీజేపీ కార్యకర్తలు రెవెన్యూ కార్యాలయం నుంచి సోమప్ప సర్కిల్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరి సోమప్ప సర్కిల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మధ్యతరగతి కుటుం బాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిందన్నారు. మధ్య తరగతి కుటుంబాలకు దసరా కానుకగా మోదీ జీఎస్టీని తగ్గించి పండుగను వారం రోజులు ముందుగానే తెచ్చారన్నారు. దీని ద్వారా 400 రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్ నారాయణ, లలితజైన, చరణ్, శిల్పి భాస్కర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియానలో భాగంగా మైనార్టీ కాలనీలోని అర్బన హెల్త్ సెంటర్‌లో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురురాజ్ దేశాయ్, దయాసాగర్ మాట్లాడుతూ ప్ర??ధాని నరేంద్ర మోదీ దేశంలోని మహిళల ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ తీసుకుని ఈ కార్యక్రమానికి నాంది పలికారన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు.స్తు సేవల పన్ను జీఎస్టీ తగ్గింపు మధ్య తరగతి కుటుంబాలకు ఊరట అని అత్మనిర్బార్ ఎమ్మిగనూర్ నియోజకవర్గం ఇనచార్జ్ గురురాజ్ దేశాయ్, జిల్లా కార్యదర్శి దయాసాగర్ అన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు అధికంగా ఉన్నాయి కాబట్టి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబరు 17 నుంచి ఆక్టోబరు 2 వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కురువ బడేసాబ్, రామన్న గౌడ్, వీరేష్ పాల్గొన్నారు.

# 1529కి చేరిన డీఎస్సీ అభ్యర్థులు

**చిత్తూరు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మెగా డీఎస్సీ ద్వారా కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయుల సంఖ్య పెరిగినట్లు డీఈవో వరలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ జోనల్ పరిధిలోని మోడల్ స్కూల్లో (పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్, ట్రైండ్ గ్రాడ్యుయేట్ టీచర్స్) 121మంది టీచర్లు డీఎస్సీ ద్వారా ఎంపికైనట్లు తెలిపారు.వీరు కాక ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1478 పోస్టులకు గాను 1408 మంది ఎంపికైన విషయం తెలిసిందే. ఇదే జాబితాలో జోనల్ పరిధిలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి 121 మంది టీచర్ పోస్టులకు ఎంపిక కావడంతో మొత్తంగా 1529 మంది టీచర్లు ఉమ్మడి చిత్తూరు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. వీరందరికీ గురువారం అమరావతిలో నిర్వహించే బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నియామక పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులతో పాటు వారి సహాయకులను బుధవారం విజయవాడ తీసుకెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీరితో పాటు విద్యాశాఖ సిబ్బంది, సహాయకులు కలుపుకుని ప్రయాణం చేసేందుకు వీలుగా 84 బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో బస్సులో ఎంఈవో/హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, పీడీ/పీఈటీలను పర్యవేక్షకులుగా నియమించినట్లు తెలిపారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 95 ఫిర్యాదులు

- విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో సత్వర న్యాయం అందిస్తాం
- ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి
- పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.

**ముఖ్యమైన ఫిర్యాదులలో కొన్ని....**

1).మా అమ్మమ్మ మా అమ్మ నాగమణికి ఇంటిపై సర్వహక్కులతో అనుభవించుకునేలా వ్రాసి ఇచ్చిన ఇల్లును దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని మధుసూదన్ మాపై భౌతికంగా హింసిస్తూ బెదిరిస్తున్నాడని మాకు న్యాయం చేయండని ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామానికి చెందిన %ూ%.శివరాజు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 2).మా అమ్మమ్మ మా అమ్మ నాగమణికి ఇంటిపై సర్వహక్కులతో అనుభవించుకునేలా వ్రాసి ఇచ్చిన ఇల్లును దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని మధుసూదన్ మాపై భౌతికంగా హింసిస్తూ బెదిరిస్తున్నాడని మాకు న్యాయం చేయండని ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామానికి చెందిన %ూ%.శివరాజు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 3). నంద్యాల పట్టణంలోని గూడ్స్ షెడ్ ఏరియాలో హుస్సేన్ భాషా కు చెందిన ఇంటిలో 5,00,000/-ఇచ్చి వడ్డీ లేకుండా అద్దె లేకుండా ఉండే విధంగా అగ్రిమెంట్ వ్రాయించుకున్నాము. నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. 1).మా అమ్మమ్మ మా అమ్మ నాగమణికి ఇంటిపై సర్వహక్కులతో అనుభవించుకునేలా వ్రాసి ఇచ్చిన ఇల్లును దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని మధుసూదన్ మాపై భౌతికంగా హింసిస్తూ బెదిరిస్తున్నాడని మాకు న్యాయం చేయండని ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామానికి చెందిన %ూ%.శివరాజు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 2).మా అమ్మమ్మ మా అమ్మ నాగమణికి ఇంటిపై సర్వహక్కులతో అనుభవించుకునేలా వ్రాసి ఇచ్చిన ఇల్లును దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని మధుసూదన్ మాపై భౌతికంగా హింసిస్తూ బెదిరిస్తున్నాడని మాకు న్యాయం చేయండని ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామానికి చెందిన %ూ%.శివరాజు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. కానీ నేను ఇచ్చిన ఐదు లక్షలు ఎగ్గొట్టాలని దురుద్దేశంతో హుస్సేన్ భాష అతని సడ్డకుడు అయిన బాబు నన్ను బలవంతంగా ఇంటి నుంచి గెంటేసినారని నా సామాన్లు బయట పారవేసినారని నాకు న్యాయం చేయండని హబీబ్ ఖాన్ జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 4)మాకు అంగన్వాడి సెంటర్ నందు టీచర్ గా, హౌసింగ్ ఆఫీస్ నందు వర్కింగ్ ఇన్స్పెక్టర్ గా, డేటా ఎంట్రీ ఆపరేటర్ గా, ఇలా వివిధ రకాలుగా ఉద్యోగం ఇప్పిస్తానని వాహిదా అనే వ్యక్తి మమ్మల్ని మోసం చేసిందని డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని గోస్పాడు మండలం యాలూరు గ్రామానికి చెందిన సమీరా మరికొందరు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.

# 13 గంటల పని విధానం రద్దు చేయాలి



**కర్నూలు , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన 13 గంటల పనివిధానాన్ని రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. కొత్తగా తీసుకువచ్చిన కార్మిక నియమాలు ఉపసంహరించుకోవాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల జాతీయ సమితి పిలుపు మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ, సీఐటీయూ నగర కార్యదర్శులు జి.చంద్రశేఖర్, ఎం.విజయ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు ఎస్.మునెప్ప, ఎండి.అంజిబాబులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. 8 గంటల పని విధానానికి పాతరేసి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి సురేష్‌నాయక్, ఏఐటీయూసీ, సీఐటీయూ నగర నాయకులు టి.రామాంజనేయులు, ఈశ్వర్, ఆర్.కృష్ణారెడ్డి, పురుషోత్తం, సాయిబాబా, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి



**పత్తికొండ , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** పత్తికొండ నియోజకవర్గంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం ద్వారా రైతులను ఆదుకోవచ్చని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం శ్రీనివాసరావుతో పాటు సీపీఎం, రైతు సంఘాల బృందం నాయకులు పత్తికొండ టమోటా మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ టమోటా ధరలపై రైతులను బృందం నాయకులు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వేలకు వేలు పెట్టుబడులు పెట్టి పంటలను సాగుచేస్తే సరైన ధర లేక తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తోందని పలువురు టమోటా రైతులు బృందం నాయకులకు రైతులు గోడును వివరించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యాపారుల సిండికేట్‌తో టమో టా రైతులకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. రైతులను ఆదు కుంటామని, మద్దతు ధర ఇస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రగ ల్భాలు పలుకుతున్నప్పటికీ పంటలు చేతికొచ్చే సమయంలో ధరలు పత నమై తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పత్తికొండ టమోటా మార్కె ట్‌లో తీసుకొచ్చిన టమోటాలు నాణ్యతపరంగా ఉన్నాయని, అయితే హైదరాబాద్‌లో కిలో టమోటా రూ.50 ధర పలికితే పత్తికొండ మా ర్కెట్‌లో కిలో రూ.5 కూడా కొనుగోలు చేయని పరిస్థితి నెలకొందని అన్నా రు. మార్క్‌ఫెడ్ అధికారులు పర్యవేక్షించి టమోటాకు గిట్టుబాటు ధర కల్పించేలా చొరవ చూపాలన్నారు. కిలో టమోటాను రూ.25 చొప్పున కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, సీపీఎం మండల కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు రంగారెడ్డి, రవిచంద్ర వీరశేఖర్, సిద్ధయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో యువకుడికి 20ఏళ్ల జైలు, జరిమానా

**చిత్తూరు , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** పోక్సో కేసులో ముద్దాయికి 20 ఏళ్ల జైలుశిక్ష, జరిమానా విధిస్తూ చిత్తూరు న్యాయస్థానం తీర్పు చెప్పింది. తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట మండలం పట్రపాళ్యం గ్రామానికి చెందిన యుగంధర్ 2021 నవంబరు 19వ తేది రాత్రి 13 ఏళ్ళ వయసున్న ఓ బాలిక తన తండ్రికోసం ఇంటివద్ద ఎదురుచూస్తుండగా గమనించాడు. దూరపు బంధువైన ఆ బాలికతో తన తల్లికి ఆరోగ్యం బాగాలేక శ్రీకాళహస్తి ప్రభుత్వాస్పత్రిలో ఉందని, నిన్ను చూడాలంటోందని చెప్పాడు. ఆ మాటలు నిజమని నమ్మిన బాలిక యుగంధర్‌తో పాటు ద్విచక్రవాహనంలో బయల్దేరింది. శ్రీకాళహస్తి గుడి వద్దకు తీసుకువెళ్ళిన యుగంధర్ ఆ బాలికతో తనను పెళ్లి చేసుకోకుంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి వివాహం చేసుకున్నాడు. 23వ తేది మధ్యాహ్నం 2 గంటలకు కల్వెట్టు గ్రామం బయట ఆమెను వదిలి వెళ్ళిపోయాడు. జరిగిన విషయాన్ని ఆ బాలిక తన తల్లిదండ్రులకు చెప్పగా వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి యుగంధర్‌ను రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు మంగళవారం చిత్తూరు పోక్సో కోర్టులో విచారణకు రాగా పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి శంకర్‌రావు నిందితుడు యుగంధర్‌కు 20 సంవత్సరాల జైలుశిక్ష, రూ.6500 జరిమానా విధించారు. బాధితురాలికి రూ.లక్ష నష్టపరిహారం ప్రభుత్వం తరపున చెల్లించాలని తీర్పుచెప్పారు. ఈ కేసును స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మోహనకుమారి వాదించారు.

# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి శ్రీరామరక్ష




**బద్వేలు , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :**మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుందని వైద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. మండల పరి?ధిలోని రాజుపాలెం గ్రామంలోని విలేజీ క్లినిక్‌లో సోమవారం స్వస్త నారీ స్వశక్తి పరివార్ అబియన వైద్యశిబిరాన్ని సర్పంచ రమాదేవి, డాక్టర్ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టరు మాట్లాడుతూ క్యాన్సర్‌కు భయపడాల్సిన అవసరం లేదని, ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో సీహెచవో చంద్రారెడ్డి, సూపర్‌వైజరు వెంకటమ్మ, వైద్యసిబ్బంది జనార్ధనరావు, రాధా, శాంతి పాల్గొన్నారు.కాశినాయనలో: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ ప్ర?శాంతి, స్థానిక సర్పంచ జయమ్మ పేర్కొన్నారు. సోమవారం రంపాడు పంచాయతీలోని ఓబుళాపురం ఆయుష్మాన ఆరోగ్య మం దిరంలో మహిళలకు హెచబీ, ఆర్‌బీఎస్, బీపీ, క్యాన్సర్, షుగరు తదితర పరీక్షలు నిర్వహించారు. అనం తరం గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటక్రిష్ణారెడ్డి, నరసింహారెడ్డి, రాజారెడ్డి సీహెచవో నిర్మల, పీహెచఎన శారద, హెచఎస్ హుస్సేనమ్మ, చంద్రశేఖర్, సీహెచవో శ్రీనాద్ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జరగాలి



**కర్నూలు , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ప్రతి ఏటా దేవరగట్టులో జరిగే బన్నీ ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ అధికారులను ఆదేశించారు. అక్టోబరు 2న జరిగే ఈ బన్నీ ఉత్సవాలకు సంబంధించి సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీతో పాటు కలెక్టర్ డాక్టర్ సిరి అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెరణికి, నెరణికి తండా, కొత్తపేట, దేవరగట్టు గ్రామాల ప్రజలు బన్నీ ఉత్సవాన్ని ఎలాంటి సమస్యలు రాకుండా పండుగలా జరుపుకోవాలని సూచించారు. బన్నీ ఉత్సవ పర్యవేక్షణకు 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ అవసరమైన ప్రదేశాలలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇరుకుగా ఉన్న రోడ్డు పనులు సరి చేయాలని, రోడ్డు చిన్నగా ఉన్నందున లోపలికి వెళ్లేందుకు వీలుగా చిన్నగా ఉండే అగ్నిమాపక యంత్రాలు ఏర్పాటు చేయాలని, ఎక్సైజ్ పోలీసు శాఖ సమన్వయంతో నాటుసారా, మద్యం నియంత్రించే చర్యలు తీసుకోవాలని సూచించారు. కర్రలకు రింగులు ఉన్న వాటిని ముందుగానే స్వాధీనం చేసుకోవాలని పోలీసు శాఖ సిబ్బందిని ఆదేశించారు. సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ గుడి దగ్గర ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాల మల్లేశ్వరస్వామి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను కలెక్టర్, ఎస్పీ, సబ్ కలెక్టర్‌లతో పాటు కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలకు ఫైబర్‌నెట్ బంద్

**చిత్తూరు , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** జిల్లాలోని గ్రామ సచివాలయాల్లో ఫైబర్‌నెట్ సేవలు బంద్ అయ్యాయి. ఫలితంగా పౌరసేవలకు అంతరాయం కలిగింది. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామ సచివాలయాలకు అంతరాయం లేని ఫైబర్ నెట్ సేవలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. గత ఏడాది కార్యాలయాలను సర్వేచేసి, వాటికి కనెక్షన్లు ఇచ్చారు. కానీ మెజార్టీ సచివాలయాల్లో సేవలు అందడం లేదు. ఫైబర్‌నెట్ ప్రతినిధులు వాటి నిర్వహణను పూర్తిగా వదిలేశారు. దీంతో కార్యాలయాల్లో నెట్‌బాక్సులు మూలకు చేరాయి. జిల్లాలో 220 గ్రామాల్లో నెట్ కనెక్షన్లు లేకపోవడంతో కొండల్లోకి, గుట్టల్లోకి వెళ్ళి ప్రజలకు అవసరమైన పత్రాలను సిబ్బంది అందజేస్తున్నారు. ఈ కారణంగా విధులకు ఆలస్యమౌతుందని, ప్రభుత్వ యాప్‌లను వందశాతం సక్రమంగా నిర్వహించలేక ఉన్నతాధికారుల నుంచి అనవసరంగా తాఖీదులు అందుకుంటున్నామని సిబ్బంది వాపోతున్నారు. గ్రామ సచివాలయాల్లో కుల, ఆదాయ, రేషన్ కార్డు, పింఛన్ దరఖాస్తులు, భూరీసర్వే వంటి 500కు పైగా సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఫైబర్‌నెట్ అంతరాయంతో ప్రజలకు ఆ సేవల పత్రాలు అందించేందుకు వీలు కావడంలేదు. రోజుకు ఒక సచివాలయానికి అన్ని రకాల సేవల వినియోగానికి 4జీబీనుంచి 6జీబీ ఇంటర్నెట్ అవసరమవుతోంది. ఫైబర్ నెట్ రాకపోవడంతో సిబ్బంది తమ సెల్‌ఫోన్ల నుంచి నెట్ కనెక్షన్ తీసుకుని పత్రాలను అందజేస్తున్నారు. దీంతో తమకు రూ.150 నుంచి రూ.200 దాకా ఖర్చవుతుందని సిబ్బంది వాపోతున్నారు. గత ఏడాది నుంచి స్టేషనరీ నగదు జమకావడంలేదంటున్నారు. ఫైబర్ నెట్ సమస్యను జిల్లా సచివాలయాల సమన్వయకర్త రవికుమార్ దృష్టికి తీసుకెళ్ళగా... ఉన్నతాధికారులకు తెలియజేశామని, త్వరలోనే సమస్య పరిష్కారమౌతుందని తెలిపారు.

# తిరుమలేశుడికి బ్రహ్మాండోత్సవం

**తిరుమల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** తొమ్మిది రోజులపాటు తిరుమలేశుడికి జరిగే బ్రహ్మాండోత్సవానికి టీటీడీ అంతా సిద్ధం చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టీటీడీ దాదాపు రూ.25 కోట్లతో ఏర్పాట్లను చేపట్టింది. పుష్ప, విద్యుద్దీపాలంకరణలతో తిరుమల కొండ భక్తులకు కనువిందు చేస్తోంది. మంగళవారం అంకురార్పణ ఘట్టంతోనే తిరుమలకు బ్రహ్మోత్సవ శోభ సంతరించుకుంది. బుధవారం సాయంత్రం 5.43 నుంచి 6.15 గంటల వరకు మీనలగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు నాయుడు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఇక, రాత్రి 9 నుంచి 11 గంటల వరకు పెద్దశేషవాహన సేవ జరగనుంది. దీంతో ఆలయ నాలుగు మాడవీధుల్లో వాహనసేవలు మొదలు కానున్నాయి. ప్రతిరోజు ఉదయం 8 నుంచి 10 వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు దేవేరులతో కలిసి మలయప్పస్వామి వివిధ వాహనాలపై మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు. 28వ తేదీన గరుడవాహనం మాత్రం సాయంత్రం 6.30 గంటలకే మొదలుకానుంది.

**మెరిసిపోతున్న కొండ**

ఈఏడాది రూ.5.30 కోట్లతో అలిపిరి గరుడ సర్కిల్ నుంచి శ్రీవారి ఆలయం వరకు విద్యుద్దీపాలంకరణ చేపట్టారు. శ్రీవారి ఆలయంతో పాటు జీఎన్సీ టోల్‌గేట్ నుంచి ఆర్టీసీ బస్టాండ్, వైకుంఠం క్యూకాంప్లెక్స్, మాడవీధులు, అన్నప్రసాదభవనం, ఆస్థానమండపం, రాంభగీచ, లడ్డూకౌంటర్ వంటి ప్రధాన ప్రాంతాలతో పాటు రోడ్లుకు ఇరువైపులా, పార్కులు, వాటర్‌ఫౌంటెన్లు, ప్రధాన కూడళ్లలో ఎల్ఈడీ, పార్కాన్ లైట్లతో ప్రత్యేకంగా అలంకరణలు చేశారు.

**మనసుదోచే పుష్పాలంకరణ**

ఏటా 8 నుంచి 10 టన్నుల పుష్పాలతో అలంకరణ చేపట్టేవారు. ఈసారి ఎక్కువమంది దాతలు ముందుకు రావడంతో 6 టన్నులతో శ్రీవారి ఆలయంలోపల, మరో 12 టన్నులతో వెలుపల.. మొత్తం 18 టన్నుల సంప్రదాయ పుష్పాలతో స్వామి క్షేత్రాన్ని ముస్తాబు చేశారు. లక్ష కట్‌ఫ్లవర్స్‌లో ఆలయంలోని ధ్వజస్తంభం ప్రాంతాన్ని తీర్చిదిద్దారు. గరుడసేవ ముందురోజు, మహారథం ముందురోజు ఈ పుష్పాలంకరణలను మార్చనున్నారు. ఈఏడాది ప్రత్యేకంగా వైకుంఠం క్యూకాంప్లెక్స్1, జీఎన్సీ టోల్‌గేట్ వద్ద పుష్పాలంకరణలు చేశారు.

**కంకణ భట్టాచార్యుడిగా వేణుగోపాల దీక్షితులు**

ఏటా బ్రహ్మోత్సవాల్లో అర్చకుల్లో ఒక్కరిని కంకణ భట్టాచార్యులుగా నియమిస్తారు. ఈ క్రమంలోనే పూర్వం బ్రహ్మోత్సవాలతో పాటు వసంతోత్సవాలు వంటి కైంకర్యాలను విజయవంతంగా నిర్వహించి, శ్రీవారి ఆలయంలో ప్రధాన అర్చకుడిగా వ్యవహరిస్తున్న వేణుగోపాల దీక్షితులను ఈఏడాది ఎంపిక చేశారు. అంకురార్పణ నుంచి చక్రస్నానం వరకు ఆయన ప్రధాన పాత్రపోషిస్తారు. ఉదయం, సాయంత్రం మడిని పాటిస్తూ నిత్యహెూమాలు, ఇతర వైదిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. యాగశాల్లో కైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించేందుకు 50 మందికిపైగా అర్చకులు సిద్ధమయ్యారు.

# ఎలక్ట్రిక్ బస్సుల్ని ఘాట్‌లో తిప్పాల్సిందే



**తిరుపతి, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని వంద ఎలక్ట్రిక్ బస్సులనూ ఘాట్‌లోనే తిప్పాలని ఆర్టీసీ ఈడీలు చెంగల్‌రెడ్డి, చంద్రశేఖర్ ఆదేశించారు. మదనపల్లె, నెల్లూరు, కడపలకు తిరుగుతున్న బస్సులనూ తిరుమలకు నడపాలన్నారు. తిరుపతిలో సోమవారం వీరు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. స్త్రీశక్తి పథకం నేపథ్యంలో ఎక్కువ మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. గరుడసేవకు నిమిషానికొక బస్సు నడిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో డీపీటీవో జగదీష్, డిప్యూటీ సీటీఎం విశ్వనాథం, సీఎంఈ బాలాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని వంద ఎలక్ట్రిక్ బస్సులనూ ఘాట్‌లోనే తిప్పాలని ఆర్టీసీ ఈడీలు చెంగల్‌రెడ్డి, చంద్రశేఖర్ ఆదేశించారు. మదనపల్లె, నెల్లూరు, కడపలకు తిరుగుతున్న బస్సులనూ తిరుమలకు నడపాలన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల్ని ఘాట్‌లో తిప్పాల్సిందే మాట్లాడుతున్న ఈడీలు చెంగల్‌రెడ్డి, చంద్రశేఖర్, డీపీటీవో జగదీష్

# వినియోగదారులకు మెరుగైన సేవలు




**కల్లూరు, ( మననులో మాట ) , సెప్టెంబర్ 23 :** కర్నూలు జిల్లాలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని కర్నూలు ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఆర్.ప్రదీపకుమార్ అన్నారు. సోమవారం ఆయన కర్నూలు జిల్లా విద్యుత్ శాఖ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈగా బాధ్యతలు చేపట్టారు. కర్నూలు డీపీఈ విభాగం ఈఈగా పనిచేస్తూ ఎస్ఈగా పదోన్నతి పొందిన ప్రదీపకుమార్‌ను జిల్లా నలుమూలల నుంచి ఇంజనీర్లు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు, కార్మికల సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు పూలబోకేలు, స్వీట్లు అందించి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎస్ఈ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ ఉద్యోగుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. నంద్యాల ఎస్ఈ సుధాకర్, ఎస్ఏవో చిన్నరాఘవులు, ఏడీఈలు నాగప్రసాద్, శ్రీనివాసులు, శాంతిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

